


# తెలంగాణ

ప్రతి వార్త సంచలనం








హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 287 ఆదివారం 22 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-


## అమెరికా ఫెడరల్ రిజర్వ్ పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

భారత్‌లో తక్కువ వడ్డీలు, 7 శాతం జీడీపీని ప్రస్తావించిన ట్రంప్

వడ్డీ రేట్లు తగ్గిస్తే అమెరికా జీడీపీ 20 శాతానికి చేరుతుందని వ్యాఖ్య



2

## డొనాల్డ్ ట్రంప్‌కు ఊరట.. సెనేట్‌లో వీగిపోయిన వార్ పవర్స్ తీర్మానం

ఇరాన్‌తో సైనిక చర్యలను నిలిపివేయాలన్న తీర్మానాన్ని తిరస్కరించిన యూఎస్ సెనేట్

సెనేట్‌లో 48-51 ఓట్ల తేడాతో వీగిపోయిన కీలకమైన హెచ్.కాన్.రెస్ 93 తీర్మానం


2

## మోదీ, షా, ఒవైసీ కలిసి మత రాజకీయాలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి

- దమ్ముంటే హైదరాబాద్ నుంచి పోటీ చేసి గెలవాలని అమిత్ షాకు సవాల్
- తెలంగాణలో బీజేపీకి బలం లేదన్న రేవంత్‌రెడ్డి
- కాంగ్రెసుకు బీఆర్ఎస్సే అసలు ప్రత్యర్థని స్పష్టీకరణ
- లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది ప్రాధాన్యం తగ్గుతుందని ఆందోళన

2



ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారిగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు ఒవైసీ కూడా మత రాజకీయాలు చేస్తూ పరస్పరం రాజకీయ లబ్ధి పొందుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురి రాజకీయ వైరుధ్యం కేవలం ప్రజలను మభ్యపెట్టడానికేనని పేర్కొన్నారు. మోదీ, అమిత్ షా ఒకవైపు హిందువులను, మరోవైపు అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలను ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ మతపరమైన చీలిక ద్వారా మూడు పార్టీలూ ప్రయోజనం పొందుతున్నాయని రేవంత్ విశ్లేషించారు.

## పార్టీలో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైందంటూ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య


2

ఎమ్మెల్యేల వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోందని వెల్లడి

పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరిక


Agri Gold GROUP

## నవంబర్ 25 నుంచి తెలంగాణలో అగ్రిగోల్డ్ బాండ్ల వెరిఫికేషన్

రాష్ట్రవ్యాప్తంగా 10 కేంద్రాల్లో పరిశీలన ప్రక్రియ

అసలు బాండ్లు సమర్పించాల్సిన అవసరం లేదని సీఐడీ స్పష్టత

పనిదినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహణ

2


## హుజూరాబాద్‌లో కొత్త పింఛన్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శ

కొత్త పింఛన్ల పై సీఎం రేవంత్‌కు కౌశిక్ రెడ్డి రాజీనామా సవాల్

నియోజకవర్గంలో 1,029 పింఛన్లను రద్దు చేశారని ఆరోపణ


2

## కోట నీలిమపై ఒవైసీ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్


2

పవన్ ఖేరా, అసదుద్దీన్ ఒవైసీ మాటల యుద్ధంతో మొదలైన వివాదం

నీలిమ డిపాజిట్ కోల్పోయారన్న ఒవైసీ వ్యాఖ్యలను ఖండించిన హైదరాబాద్ కాంగ్రెస్

## కొత్తగూడెం వర్మిటీని ప్రపంచంలోనే టాప్–5లో నిలుపుతాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


2

కొత్తగూడెం మైనింగ్ కాలేజ్ ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనివర్శిటీలో స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# మోదీ, షా, ఒవైసీ కలిసి మత రాజకీయాలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు ఒవైసీ కూడా మత రాజకీయాలు చేస్తూ పరస్పరం రాజకీయ లబ్ధి పొందుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురి రాజకీయ వైరుధ్యం కేవలం ప్రజలను మభ్యపెట్టడానికేనని పేర్కొన్నారు. మోదీ, అమిత్ షా ఒకవైపు హిందువులను, మరోవైపు అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలను ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ మతపరమైన చీలిక ద్వారా మూడు పార్టీలూ ప్రయోజనం పొందుతున్నాయని రేవంత్ విశ్లేషించారు. 70 ఏళ్లుగా కాంగ్రెస్ మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు చేసిందన్న బీజేపీ ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తమ పార్టీ మతం, కులంతో సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ నేత ఆజం ఖాన్ చేసిన 'హైదరాబాదీ బిర్యానీ' వ్యాఖ్యలను గుర్తుచేస్తూ ఒవైసీ రాజకీయాలు ఒక ప్రాంతానికే పరిమితమని పరోక్షంగా ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీకి ఏమాత్రం బలం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మాత్రమే ప్రధాన ప్రత్యర్థి అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు. "నిజంగా ధైర్యం ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి అసదుద్దీన్ ఒవైసీని ఓడించాలి" అని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పైనా రేవంత్ తన విమర్శల దాడిని కొనసాగించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను 'రావణాసురుడు'గా, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నేతగా అభివర్ణించారు. అదే సమయంలో, లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గిపోతుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# కొత్తగూడెం వర్శిటీని ప్రపంచంలోనే టాప్-5లో నిలుపుతాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొత్తగూడెం మైనింగ్ కాలేజ్ ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనివర్శిటీలో స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మైనింగ్ కాలేజ్ ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనివర్శిటీలో జాతీయ స్థాయిలో సాంకేతిక సదస్సు ఏర్పాటు చేశారు. సింగరేణి, ఓయూ, కేయూ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సును పూర్వ విద్యార్థులు – విద్యాసంస్థలు – పరిశ్రమల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి తుమ్మల ప్రసంగించారు. మైనింగ్ ఇంజనీరింగ్‌లో ఎంతో మంది నిపుణులు కొత్తగూడెం కాలేజ్ నుంచి వచ్చినవారే అని గుర్తుచేశారు. కొత్తగూడెంలో చదివిన పూర్వ విద్యార్థులు, విదేశాల్లో విధులు నిర్వర్తిస్తున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. విద్యారంగంలో తెలంగాణ ఖ్యాతి పెరిగేలా కొత్తగూడెం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్శిటీని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు. గిరిజన ప్రాంతంలోనే ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచనను సీఎం రేవంత్ రెడ్డి చాలా ప్రోత్సహించారని.. అందుకే ఈ యూనివర్శిటీని ఖమ్మంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఖనిజాల కాణాచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని శాస్త్రీయంగా ఏర్పాటు చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. మౌలిక సదుపాయాలు, ఆధునిక పరిశోధనల కోసం అత్యాధునిక ల్యాబ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలోనే టాప్ ఫైవ్ ఎర్త్ సైన్స్ యూనివర్శిటీల్లో కొత్తగూడెం యూనివర్శిటీని నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# కోట నీలిమపై ఒవైసీ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమను ఉద్దేశించి ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను కలిసి ఒవైసీపై అధికారికంగా ఫిర్యాదు చేశారు. మహిళా నేతపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని, ఈ వ్యవహారంపై ఒవైసీకి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. కోట నీలిమ సనత్‌నగర్ నియోజకవర్గంలో మహిళలు, మైనారిటీలు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బలమైన నేత అని తెలిపారు. రాజకీయ విభేదాల కోసం మహిళా ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం వారి గౌరవానికి భంగం కలిగించడమేనని పేర్కొన్నారు. ఒవైసీ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, నీలిమకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రజా జీవితంలో ఉన్న మహిళల గౌరవాన్ని కాపాడేలా మహిళా కమిషన్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ వివాదం కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ పవన్ ఖేరా చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రశేఖర్ ఆజాద్‌కు చెందిన ఆజాద్ సమాజ్ పార్టీతో ఎంఐఎం పొత్తు పెట్టుకోవడాన్ని ప్రస్తావిస్తూ పవన్ ఖేరా హిందీ సినిమా 'మైన్ తులసి తేరే ఆంగన్ కీ'ని ఉటంకించారు. యూపీలో ప్రస్తుతం 'మైన్ ఒవైసీ తేరే ఆంగన్ కా' అనే కొత్త సినిమా నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఖేరా వ్యాఖ్యలపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. పవన్ ఖేరా ముందుగా తన భార్య (కోట నీలిమ) గురించి ఆలోచించాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె డిపాజిట్ కోల్పోయారని ఒవైసీ పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సొంత పార్టీలోని పరిణామాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్ సైఫుల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టి ఒవైసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కోట నీలిమ డిపాజిట్ కోల్పోయారంటూ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని సైఫుల్లా స్పష్టం చేశారు. మహిళా నాయకుల పై ఇటువంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తగదని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.

# నవంబర్ 25 నుంచి తెలంగాణలో అగ్రిగోల్డ్ బాండ్ల వెరిఫికేషన్

తెలంగాణలోని అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు ఊరట కల్పిస్తూ సీఐడీ విభాగం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రవ్యాప్తంగా బాధితుల బాండ్ల పరిశీలన (వెరిఫికేషన్) ప్రక్రియను 2026 నవంబర్ 25 నుంచి నిర్వహిస్తున్నట్టు వెల్లడించింది. డిపాజిటర్ల సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రధాన కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ పరిశీలన ప్రక్రియను చేపట్టనున్నారు. బాండ్ల పరిశీలన కోసం హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ, మంచిర్యాల, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిపాజిటర్లు తమకు కేటాయించిన కేంద్రాలలో మండలాల వారీగా ప్రకటించే షెడ్యూల్ ప్రకారం హాజరు కావాల్సి ఉంటుంది. ఈ పరిశీలన ప్రక్రియ అన్ని పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరయ్యే డిపాజిటర్లు తమ వెంట ఒరిజినల్ అగ్రిగోల్డ్ బాండ్ లేదా నగదు రసీదు, వాటిపై సంతకం చేసిన కలర్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు, ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజు ఫొటో, మొబైల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సీఐడీ అధికారులు సూచించారు. అసలు బాండ్ల సమర్పణపై సీఐడీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వెరిఫికేషన్ కోసం కేవలం ఒరిజినల్ బాండ్లను సరిచూడటానికి మాత్రమే అధికారులు పరిశీలిస్తారని, వాటిని తమ వద్దే అప్పగించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. సమర్పించిన జిరాక్స్ కాపీలు, వివరాలకు సంబంధించి బాధితులకు అధికారిక రసీదు (అక్నాలెడ్జ్‌మెంట్) అందజేస్తారు. వ్యక్తిగతంగా రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితుల తరఫున వారి కుటుంబ సభ్యులు హాజరు కావచ్చని, అందుకు సంబంధిత అధీకృత పత్రం (అథరైజేషన్ లెటర్), కుటుంబ సంబంధాన్ని ధ్రువీకరించే ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. ఒకవేళ అసలు డిపాజిటర్ మరణించి ఉంటే.. వారి నామినీలు లేదా చట్టబద్ధమైన వారసులు సంబంధిత డెత్ సర్టిఫికెట్, వారసత్వ హక్కును ధ్రువీకరించే చట్టబద్ధమైన పత్రాలను అదనంగా సమర్పించాల్సి ఉంటుంది. బాధితులందరూ తమ పరిధిలోని కేంద్రాల్లో నిర్దేశిత సమయానికి హాజరై వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# హుజురాబాద్‌లో కొత్త పింఛన్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కొత్త పింఛను కూడా మంజూరు చేయలేదని, పైగా అర్హులైన పేదల పింఛన్లను తొలగించిందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో పింఛన్ల అంశంపై సీఎంకు ఆయన నేరుగా రాజీనామా సవాల్ విసిరారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... "ఒక్క కొత్త పింఛను ఇచ్చినా నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. లేకుంటే సీఎం పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా" అంటూ ఆయన సవాల్ చేశారు. తన నియోజక వర్గం లో లబ్ధిదారుల సంఖ్య పెరిగినట్లు అధికార పక్షం నిరూపిస్తే తాను క్షమాపణ చెప్పి పదవి నుంచి తప్పుకుంటానని, అలా నిరూపించ లేకపోతే సీఎం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం హుజురాబాద్‌లో దాదాపు 1,029 చేయూత పింఛన్లను రద్దు చేసిందని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. గతంలో వృద్ధులకు ఉన్న రూ. 200 పింఛన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ. 4 వేలకు పెంచి పేదలకు అండగా నిలిచారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో ప్రతి నెలా 45 లక్షల మందికి పింఛన్లు అందేవని పేర్కొన్నారు.

## పార్టీలో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైందంటూ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఇటీవల సొంత పార్టీపై చేసిన వ్యాఖ్యల పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీ లైన్ దాటి మాట్లాడే నేతలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైంది. పార్టీ లైన్ దాటి మాట్లాడే వారిపై క్రమశిక్షణ చర్యల గురించి ఏఐసీసీ చూసుకుంటుంది. ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోంది" అని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ బలంగా ఉందంటూ చేసిన వ్యాఖ్యలు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ స్థిరత్వం, పనితీరు పై మాట్లాడిన అంశాలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో పీసీసీ చీఫ్ ఈ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన గత ఉదంతాన్ని గుర్తుచేశారు. "గతంలో కొండా సురేఖ విషయంలోనూ మొదటిసారే చర్యలు తీసుకోలేదు. పలుమార్లు హెచ్చరించాం. తీరు మారకపోవడంతోనే చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. క్రమశిక్షణ ముందు అందరూ సమానమే. దేనికైనా సరైన సమయం ఉంటుంది" అని స్పష్టం చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలని, ఎవరైనా పరిధి దాటి ప్రవర్తిస్తే అధిష్ఠానం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

## అమెరికా ఫెడరల్ రిజర్వ్ పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

భారత ఆర్థిక వృద్ధి రేటును ఉదహరిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో తక్కువ వడ్డీ రేట్లతో జీడీపీ 7 శాతంగా ఉందని, అదే తరహాలో అమెరికాలోనూ వడ్డీ రేట్లను తగ్గిస్తే తమ దేశ వృద్ధి రేటు ఏకంగా 14 నుంచి 20 శాతానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. నాలుగు రోజుల ఆసియా పర్యటన ముగించుకుని వాషింగ్టన్ చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం అమెరికా వృద్ధి రేటు 4 శాతంగా ఉందని ట్రంప్ తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత చౌకగా రుణాలు పొందే వెసులుబాటు తమ దేశానికి ఉండాలని స్పష్టం చేశారు. బలమైన ఆర్థిక గణాంకాలు నమోదైనప్పుడు దేశానికి క్రెడిట్ అర్హత పెరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకే రుణాలు లభించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆర్థిక నివేదికలు బాగున్న సమయంలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచుతోందని ఆరోపించారు. సెంట్రల్ బ్యాంక్ రాజకీయంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆర్థిక పరిస్థితులు బాగున్నప్పుడు వడ్డీ రేట్లు తగ్గించిన మాజీ చైర్మన్ అలాన్ గ్రీన్‌స్పాన్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు. వడ్డీ రేట్లను ఒక శాతం తగ్గిస్తే జాతీయ రుణ చెల్లింపుల భారం నుంచి దాదాపు 650 బిలియన్ డాలర్ల మేర ఆదా అవుతుందని ట్రంప్ తెలిపారు. వేగవంతమైన వృద్ధి ద్వారా రుణాలను త్వరగా తీర్చవచ్చని అభిప్రాయపడ్డారు. అధిక రుణ వ్యయాలు ఉన్నప్పటికీ ఉత్పాదక రంగం గత పది నెలలుగా వృద్ధి బాటలో ఉందన్నారు. కొత్త పరికరాల పెట్టుబడులు 21 శాతం పెరిగాయని చెప్పారు. టారిఫ్‌ల వల్లే కార్ల తయారీ సంస్థలు దేశంలో ఉత్పత్తిని పెంచుతున్నాయని చెప్పారు. ఆడీ 4 బిలియన్ డాలర్లు, టయోటా 5 బిలియన్ డాలర్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. డెట్రాయిట్‌లోని ఫోర్డ్ ప్లాంట్ సైతం నిరంతరాయంగా పనిచేస్తోందని తెలిపారు. నవంబర్ ప్రారంభం నుంచి ముడిచమురు ధరలు 20 శాతం మేర పడిపోయాయన్నారు. పెట్రోల్ ధరలు గ్యాలన్‌కు 60 సెంట్లు తగ్గాయని ట్రంప్ వెల్లడించారు.

## డొనాల్డ్ ట్రంప్‌కు ఊరట.. సెనేట్‌లో వీగిపోయిన వార్ పవర్స్ తీర్మానం

ఇరాన్‌తో జరుగుతున్న సైనిక ఘర్షణల నుంచి అమెరికా బలగాలను ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆదేశిస్తూ రూపొందించిన 'వార్ పవర్స్' తీర్మానాన్ని యూఎస్ సెనేట్ తిరస్కరించింది. నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ యుద్ధ అంశంపై సెనేట్‌లో జరిగిన మొదటి ఓటింగ్ ఇదే కావడం గమనార్హం. ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదించిన హెచ్.కాన్.రెస్ 93 తీర్మానంపై నిర్వహించిన ఓటింగ్‌లో అనుకూలంగా 48, వ్యతిరేకంగా 51 ఓట్లు రావడంతో ఇది వీగిపోయింది. ఈ తీర్మానానికి ముగ్గురు రిపబ్లికన్ సెనేటర్లు సుసాన్ కాలిన్స్, లిసా ముర్కోవ్స్కీ, రాండ్ పాల్ డెమోక్రాట్లకు అనుకూలంగా ఓటు వేయగా, డెమోక్రటిక్ పార్టీకి చెందిన జాన్ ఫెటర్‌మ్యాన్ దీనికి వ్యతిరేకంగా ఓటు వేశారు. క్రిస్ మర్ఫీ ఓటింగ్‌కు హాజరుకాలేదు. 1973 నాటి వార్ పవర్స్ యాక్ట్ కింద ఈ యుద్ధాన్ని ముగించేందుకు సెనేట్ ఓటింగ్ నిర్వహించడం ఇది 15వ సారి. సెనేట్‌లో చర్చ సందర్భంగా డెమోక్రాట్ సెనేటర్ టామీ బాల్డ్‌విన్ మాట్లాడుతూ, ఈ యుద్ధం వల్ల ఇప్పటివరకు అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్ము 47 బిలియన్ డాలర్లు ఖర్చయిందని, 23 మంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే, రిపబ్లికన్ సెనేటర్ టిమ్ షీహీ దీనిని వ్యతిరేకిస్తూ.. ఇది ఇష్టపూర్వకంగా చేస్తున్న యుద్ధం కాదని, దేశ భద్రత దృష్ట్యా అనివార్యమైన పోరాటమని స్పష్టం చేశారు. హర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధిస్తే ప్రపంచ ఇంధన సరఫరాలో సగానికిపైగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఈ ఓటింగ్‌లో తీర్మానం వీగిపోయినప్పటికీ, జనవరిలో కొలువుదీరే కొత్త కాంగ్రెస్‌లో తాము తిరిగి ఈ సమస్యను లేవనెత్తుతామని డెమోక్రటిక్ నేతలు పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్‌లో దూకుడు సైనిక చర్యలకు నిధులను నిరోధించని ఏ బడ్జెట్ ప్యాకేజీనైనా వ్యతిరేకిస్తామని భారత సంతతి కాంగ్రెస్‌మన్ రో ఖన్నా, యాసమిన్ అన్సారీ స్పష్టం చేశారు. డిసెంబర్ 11తో ప్రస్తుత ఫెడరల్ నిధుల గడువు ముగియనుంది.

# సంపాదకీయం

## 'ఇండియా'కు దారి చూపిన ఓట్ చోరీ



ఓట్ చోరీకి వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలతో సర్ ప్రక్రియ పట్ల సుప్రీంకోర్టు దృక్పథం మారింది. 13.30 కోట్ల మంది పౌరులు ఓటుహక్కు కోల్పోయేందుకు కారణమైన ఆ సవరణ ప్రక్రియలోని విధి విధానాలు కొన్నిటిని రద్దు చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సైతం నిర్ణయించి, దిద్దుబాటు చర్యలూ చేపట్టింది. నియమం ప్రకారం అయితే ఓటర్ల సంఖ్య వయోజన జనాభాకు ఇంచుమించు సరిసమానంగా ఉండి తీరాలి. మరి సర్ ప్రక్రియ అమలుపూర్తయిన అనంతరం ప్రతి రాష్ట్రంలోను వయోజన జనాభా --ఓటర్ల నిష్పత్తి ఎలా ఉండనున్నది? ఆ నిష్పత్తి 100 శాతానికి చేరువలో ఉన్నట్టయితే తుది జాబితాలు లోపరహితమైనవని విశ్వసించవచ్చు. లేనిపక్షంలో అవి లోపభూయిష్ఠమైనవి అనేందుకు సంకోచించనవసరం లేదు.ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన ఓటర్లలో (మృతులు మినహా) అత్యధికుల పేర్లు మళ్లీ జాబితాలలో చేరనున్నాయి. తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి, తప్పులు జరిగి ఉంటే వాటిని సరిదిద్దుతారని, ఈసీఐ ఇచ్చిన హామీ ద్వారా సర్ తుది జాబితాలు సక్రమంగా ఉండేందుకు అవకాశమున్నదనే నమ్మకం కలుగుతోంది. మంచిదే. అయినా, సర్ రాజ్యాంగవిహితంగా అమలవుతున్నదని మొదటినుంచీ వాదించిన ఈసీఐ ఇప్పుడు ఈ చర్యలు ఎందుకు తీసుకుంటున్నట్టు? తన తప్పులకు ప్రాయశ్చితం చేసుకుంటోందా? లేక, సర్‌లో అన్యాయం కొనసాగితే ప్రజలు మరింతగా ఆగ్రహ భార్గవులు అవుతారని భయపడిందా? ఏమైనా కావచ్చు కానీ ఒకటి మాత్రం స్పష్టం: తొలగింపులకు గురైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలలో చేర్చడం వల్ల ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమం 2029 నాటికి తన ప్రభావశీలతను పూర్తిగా కోల్పోవడం ఖాయమని భారతీయ జనతా పార్టీ విశ్వసిస్తున్నది.2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో 'భారత రాజ్యాంగం ప్రమాదంలో పడింది' అన్న అంశం ప్రజలను అమితంగా కలవరపరిచింది. స్వాతంత్ర్య నిర్మాతలు, గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థాపకుల ఆశయాలు, అభీష్టాలు వమ్ముయిపోతున్నాయనే భావన ప్రజల మనసుల్లో నెలకొన్నది. దీనికితోడు అవధులు లేని అవినీతి, అదుపు లేని ధరల పెరుగుదల, పెచ్చరిల్లిన నిరుద్యోగం, గ్రామీణ శ్రామిక, పట్టణ కార్మిక జనావళికి ఎదుగూ బొదుగూ లేని వేతనాలు, వ్యవసాయ ఆదాయాలు తగ్గిపోవడం, రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరవడడం, సమాజ జీవితంలో సర్వత్రా నేరపూరిత కార్యకలాపాలు పెరిగిపోవడం మొదలైనవి అన్ని రాష్ట్రాల ప్రజలనూ వేధించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారింది. అయితే ప్రజల అసంతృప్తి, ఆగ్రహం ఆ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించలేకపోయాయి. ఎన్నికల పూర్వ, అనంతర పొత్తులతో ఎన్డీఏ సర్కార్ 293 మంది సభ్యుల మద్దతును కూడగట్టుకున్నది. ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 స్థానాలు వచ్చాయి. 'రాజ్యాంగం ప్రమాదంలో పడింది' అన్నది సత్యదూరం కాదు కనుకనే అసంఖ్యాక ప్రజలు ఆ వాస్తవాన్ని విశ్వసించారు. ఆ ఆరోపణతో ఇండియా కూటమి నిర్వహించిన ఉద్యమానికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. అయినప్పటికీ ఎన్నికలలో పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా పరిణమించలేదు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ మళ్లీ అధికారంలోకి రాగలిగింది. ఈ నవంబర్ తొలినాళ్లలో అమెరికా కాంగ్రెస్‌కు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే సంభవించడం గమనార్హం. రిపబ్లికన్ పార్టీ 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) ప్రచారానికి డెమొక్రాట్లు దీటుగా ప్రతిస్పందించారు. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రాజ్యాంగ విరుద్ధ పాలనాశైలి అమెరికన్ ఓటర్లను మనస్తాపానికి గురిచేసింది. ట్రంప్ అప్రజాస్వామిక పాలనను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన అంశాలు రెండు: ఒకటి యుద్ధం, మరొకటి ధరలు అందుబాటులో లేకుండాపోవడం. అత్యధిక ఓటర్లకు ఆహారం, ఇంధన ధరలు, గృహ వసతి వ్యయాలు భరించలేని స్థాయిలో పెరిగిపోయాయి. రోజువారీ జీవితం దుర్భరమైపోవడానికి ట్రంప్ విధానాలే కారణమని అమెరికన్లు విశ్వసించారు. గాజా (పాలస్తీనా)పై ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది అమాయక ప్రజలు హతమారిపోవడం, ఆ ప్రాంతం పూర్తిగా విధ్వంసమవడం అమెరికా ఓటర్లను కలవరపరిచింది.

# ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు సుధీర్ రెడ్డికి లేదు

**-జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తీవ్ర విమర్శలు.**

**ఎల్.బి.నగర్,నవంబర్ 21,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**



జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వనస్థలిపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రోటోకాల్ గురించి మాట్లాడే ముందు గతంలో ఆయన వ్యవహరించిన తీరును గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.

**-ప్రోటోకాల్ పాటించని చరిత్ర మీది కాదా?**

2009 నుంచి టీడీపీ కార్పొరేటర్లు ఉన్న సమయంలోనే కార్పొరేటర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కార్యక్ర మాలకు వారిని ఆహ్వానిం చకుండా వ్యవహరించిన చరిత్ర సుధీర్ రెడ్డిదేనని రాజశేఖర్ రెడ్డి విమర్శి ంచారు. మెట్రో మొక్కలు నాటే కార్యక్రమంలో అప్పటి ఎంపీ సర్వే సత్యనారాయణను అవమానించి, ప్రోటోకాల్ పాటించ కుండా దాడి చేసిన చరిత్ర నీది అని విమర్శించారు. బీజేపీ కార్పొరేటర్లకు ఏనాడైనా ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇచ్చారా? కార్పొరే టర్లను పక్కనపెట్టి.. మీ పార్టీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో కొబ్బరికాయలు కొట్టించిన రోజులు మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇన్‌చార్జి మంత్రి హాజరుకాకుండానే కార్యక్రమాల్లో కొబ్బరి కాయలు కొట్టడం ఏ ప్రోటోకాల్ ప్రకారం సమర్థిం చుకుంటారని నిలదీశారు. మంత్రి శ్రీధర్‌బాబు కొత్తపేటకు వచ్చినప్పుడు అడ్డంకులు సృష్టించారని, సరూర్‌నగర్ స్టేడియంలోనూ ఇలాంటి వ్యవహారమే చోటుచేసుకుందని ఆరోపించారు. తెలంగాణ ఉద్య మంలో మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ పాత్ర మరువ లేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో గళమెత్తి పోరాడిన నాయకుడు మధు యాష్కీ గౌడ్ అని, తెలంగాణ కోసం ఆయన ఢిల్లీలో పోరాటం చేస్తుంటే.. అక్రమంగా వేలకోట్ల సంపాదన కోసం సుధీర్ రెడ్డి గల్లీ ల్లో తిరిగాడని రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో మీ పాత్ర.. నీ స్థానం ఏమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలని సుధీర్ రెడ్డికి సూచించారు.మహిళలు, వికలాంగులు వితం తువులకు పింఛన్ అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న సమయంలో రాజకీయ కక్షతో కార్యక్రమాలకు ఆటంకాలు సుధీర్ రెడ్డి సృష్టిస్తున్నాడని.. మీ చర్యలను ప్రజలు అసహించు కుంటున్నారని విమర్శించారు. సుధీర్ రెడ్డి తన కొడుకులను వ్యాపారాలను చేయించుకోమని చెప్పి.. యువతను కేసుల్లో ఇరికించి వారి భవిష్యత్తును రెడ్డి దెబ్బతీస్తున్నాడని విమర్శించారు. సుధీర్ రెడ్డి వ్యవహారశైలిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన మానసిక స్థితిపై పరిశీలన అవసరమని తాము భావి స్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల ఆయన అనుచరుడొకరు డ్రగ్స్ కేసులో అరెస్ట య్యాడని ఆయన ప్రచారలంతా గంజాయి బ్యాచ్ విమర్శించారు. మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ ఘాటు వ్యాఖ్యలు అనంతరం మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ.. ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు సుధీర్ రెడ్డికి లేదని అన్నారు.''నేను ఎస్టీ మహిళను, మాజీ కార్పొరేటర్‌ను. నా హోదాకు తగ్గట్టుగా ఏనాడైనా ప్రోటోకాల్ ప్రకారం గౌరవించారా? సొంత పార్టీలో ఉన్న మహిళా ప్రజాప్రతినిధినైన నన్నే గౌరవించ కుండా అవమా నకరంగా వ్యవహరించిన మీరు ఇప్పుడు ప్రోటోకాల్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు '' అని విమర్శిం చారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని రాజకీయాల్లోకి వచ్చిన తనను ఏనాడూ తగిన విధంగా గౌరవిం చలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మధు యాష్కీ గౌడ్ వంటి నాయకుడిని అవమానిస్తే తాటతీస్తం అని హెచ్చరించారు.హస్తినాపురంలో పార్కు ప్రారంభో త్సవం సందర్భంగా ప్రోటోకాల్ లేని మాజీ కార్పొరేటర్‌తో, తమ నాయకులతో కొబ్బరికాయలు కొట్టించినప్పుడు ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా సుధీర్ రెడ్డి ? అని నిలదీశారు. మహిళలు వికలాంగులు చిన్నారులు వచ్చిన పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్ర మాన్ని సుధీర్ రెడ్డి అడ్డుకోవడం సిగ్గుచేటని ఆయన వల్ల వారంతా ఎంతో అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా రేషన్ కార్డులు, పింఛన్లు వంటి సంక్షేమ పథకాలకు నోచుకోని పేదలకు తమ ప్రభు త్వం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పేదలకు మంచి జరుగుతుంటే ఓర్వలేక రాజకీయ అడ్డంకులు సృష్టించడం తగదని మండి పడ్డారు. డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ.. పేదలకు పింఛన్లు ఇచ్చే మంచి కార్యక్రమాన్ని.. గొడవ చేయా లన్న ఉద్దేశంతోనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వచ్చాడన్నారు. ఆడవాళ్లు అని కూడా చూడకుండా.. మీద పడుతూ, తోసి వేస్తూ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. తన పిల్లలను వ్యాపారాలు చేసుకోమని చెప్పి... మంది పిల్లలని తీసుకువచ్చి గొడవలు సృష్టించి, కేసుల్లో ఇరికించే నైజం సుధీర్ రెడ్డిదని విమర్శిం చారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సుధీర్ రెడ్డి పద్ధతిగా వ్యవహరించకపోతే.. మేము కూడా మా పద్ధతిని సుధీర్ రెడ్డి తెలియజేస్తామని, మేం కూడా హద్దు దాటి వ్యవహరించాల్సి వస్తుందన్నారు. రౌడీ షీటర్లను, డ్రగ్స్ బానిసలను తీసుకొచ్చి.. గొడ వలు సృష్టించాలన్న దుర్బుద్ధితో వ్యవహరిస్తే పోలీసులు మిమ్మల్ని బయటకు పంపించారన్నారు. కానీ గొడవ చేసిన సుధీర్ రెడ్డే డీజీపీ,, పోలీస్ కమిషనర్ వద్దకు వెళ్లి సిగ్గు లేకుండా ఫిర్యాదులు చేస్తున్నారని విమర్శించారు. వికలాంగులు, వృద్ధ మహిళలు వస్తే.. వారికి పింఛన్ ఇవ్వకుండా అడ్డు కొని.. వారిని భయభ్రాంతుల గురి చేసిన సుధీర్ రెడ్డి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు ఔటర్ రింగ్ రోడ్డు నుంచి మొదలు అక్రమాలతో ధన దోపిడీతో, డబ్బు మదంతో సుధీర్ రెడ్డి వ్యవహరిస్తు న్నాడని విమర్శించారు. మా వద్ద డబ్బు లేకపోతే మేము ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉందన్నారు. ఆయనకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది సుధీర్ రెడ్డి.. భయంతో గొడవలు సృష్టిస్తున్నాడన్నారు. కానీ మేము ప్రజా స్వామ్యాన్ని గౌరవించి శాంతంగా ఉన్నాం కాబట్టే సుధీర్ రెడ్డి 15 మందితో కార్యక్రమం వద్దకు రాగలి గాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షు లు డీసీసీ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలి

**-సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి తీవ్రంగా ఖండించారు.**

**హైదరాబాద్: నవంబర్ 21తెహెల్కా న్యూస్ ;**

ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శిం చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి, ఎన్నో అవమానాలు, నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజలను ఏకం చేసిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయికి తీసుకెళ్లి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను విమర్శించే ముందు తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకోవాలని హితవు పలికారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనన్నారు.తెలంగాణ అభివృద్ధిలో ఐటీ, పరిశ్రమలు, పెట్టుబడులు, పట్టణాభివృద్ధి వంటి రంగాల్లో కేటీఆర్ చేసిన కృషి ప్రజలకు తెలుసని అన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ పెట్టుబ డులకు ఆకర్షణీయమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన ప్రయత్నాలను ప్రజలు గుర్తుంచు కుంటారని పేర్కొన్నారు. విమర్శలు చేయడం మాను కుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించిన అభివృద్ధి ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు.హరీశ్ రావుపై అగ్గిపెట్టె వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఆయన ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. విద్యార్థులు, యువకులు తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నప్పుడు ఆయన పాత్ర ఏమిటో చెప్పాలని నిలదీశారు. ఉద్యమంలో హరీశ్ రావు పోషించిన పాత్ర, ఉద్యమకారులతో కలిసి చేసిన పోరాటాలు తెలంగాణ ప్రజలకు తెలుసని, ఉద్యమ కారుల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం సరికా దన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఎర్రబోలు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులకు రూ.4 ,000 పెన్షన్, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, ఆరు గ్యారెంటీల పూర్తి అమలు, మల్లన్నసాగర్ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. సిద్దిపేట సభలో మహిళలపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన ముఖ్యమంత్రి మాట్లాడేట ప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై వ్యక్తిగత విమర్శ



లు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయతోనో ఏర్పడలేదని, వేలాది మంది ఉద్యమకా రుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులను విమర్శిం చడానికి చూపిస్తున్న ఉత్సాహంలో కొంతైనా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై చూపించాలని, సభల్లో మాటలు చెప్పడం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఎర్రబోలు నరసింహారెడ్డి పేర్కొ న్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై విమర్శలు చేసినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, తెలంగాణ ప్రజల పక్షాన, తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన చండ్రపుల్లా రెడ్డి

**సూర్యాపేట తెహెల్కా న్యూస్ :**



పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమ నిర్మాణంలో పోరాడిన చండ్రపుల్లా రెడ్డి కృషి అమోఘమని అరుణోదయ సాంస్కృతి సమైఖ్య రెండు తెలుగు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కామ్రేడ్ చండ్రపుల్లా రెడ్డి 42వ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దోపిడి, పీడన, అసమానతలు రద్దు కావాలని ఉద్యమించారన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాళ్ల సమ్మె, కూలీ రేట్ల పెంపుకోసం ప్రజలను కార్యోన్ముకులను చేసి వారిని ఉద్యమ పదాన నడిపించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. భూస్వాములకు, ధరలకు, దోపిడి దారుల ఆగడాలకు చరమగీతం పాడడంలో ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. ఆయనతో పాటు మరెందరో నాయకులు అమరులయ్యారన్నారు. అంత కుముందు అరుణపతాకాన్ని ఎగురవేసి అమరవీ రులకు జోహార్లు చెప్తూ మౌనం పాటించారు. అమరుల స్మారక కమిటీ నాయకులు బెల్లి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేగల జనార్థన్, పట్టోళ్ల నాగిరెడ్డి, రాచూరి ప్రతాప్, రంగన్న, వెంకట ేశ్వర్ రావు, భద్రయ్య, మల్సూర్, రాకేష్, రామకృష్ణ, జాని, సైదులు, బాలస్వామి, వెంకన్న, లింగయ్య, సత్యం, పుల్లారెడ్డి, మంగయ్య, రామలింగయ్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బీమాతో పేద కుటుం బాలకు ఆర్థిక భరోసా

**-అర్హులకు 5 లక్షల బీమా నమోదు కార్యక్ర మాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ బర్రె పూజిత- మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్.**

తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026



పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించి,ఆపద సమయంలో అం డగా నిలవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. పట్టణంలోని 23వ వార్డు లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్ర మాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కుటుంబ పెద్ద అనుకోని పరిస్థి తుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుం డా రూ. 5 లక్షల జీవిత బీమా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పి స్తోందన్నారు.రొక్కాడితే డొక్కాడ ని పేద ప్రజలు రోజు కూలీ నాళి ఆటో ఇతర దినసరి పనులు చేసుకుని పేద కార్మికులకోసం ఈ పథకం పేద, మధ్యతరగతికుటుం బాలకు ఎంతో భరోసాని స్తుందని పేర్కొన్నారు.18 నుంచి59 సంవ త్సరాల వయస్సు కలిగిన అర్హు లైన ప్రతి ఒక్కరూ పథకంలో న మోదు చేసుకోవాలని సూచిం చారు. నమోదు సమయంలో బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుం బం ప్రభు త్వమందిస్తున్న ఈ బీమా రక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వార్డు ఇన్చార్జ్ అధికారి ఎండి ఫారాత్ బేగం, ఆర్.పి సుదర్శన మంజుల,ము త్యాల అనిల్ కుమార్, కొండమ డుగు రాము మున్సిపల్ సిబ్బం ది తది తరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలోని 30 వార్డుల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

**-జనగామ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ రెడ్డి మొదటి రోజే 700కు పైగా కుటుంబాల నమోదు**

(జనగామ నవంబర్ 21 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ పట్టణ ప్రజల కుటుంబ భద్రతకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జనగామ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డుల్లో ప్రారంభించడం జరిగింది. జనగామ పట్టణంలో సుమారు 14,900కు పైగా రేషన్ కార్డులు ఉండగా, అర్హులైన కుటుం బాలన్నింటికీ ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం నెల రోజుల పాటు అవకాశం కల్పించింది. ఈ పథకం ప్రారంభమైన మొదటి రోజే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 30 వార్డుల్లో నిర్వహించిన నమోదు కార్యక్రమాల ద్వారా 700కు పైగా కుటుంబాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ మున్సిపాలిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా, అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలి. మీకు కేటాయించిన వార్డు పరిధిలోని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపును వెంటనే సంప్రదించి, అవసరమైన వివరా లు సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకం ద్వారా జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు, నమోదు ప్రక్రియను



నిరంతరం పర్యవేక్షిం చడం జరుగుతుంది. కావున జనగామ పట్టణ ప్రజ లందరూ నెల రోజుల గడువును దృష్టిలో ఉంచుకొని చివరి తేదీ వరకు వేచి ఉండకుండా, వెంటనే తమ వార్డు క్యాంపును సందర్శించి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకోవాలని జనగామ మున్సిపాలిటీ తరపున కోరడమైనది.

# నాగిరెడ్డిపల్లిలో నూతన పింఛన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

**-పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం -- నడికూడ శివ**

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 21ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్టీయూసీ కార్మిక శాఖ అధ్యక్షుడు నడికూడ శివ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ ప్రొసీడింగ్ కాపీలు అందజే శారు. ఈ సందర్భంగా నడికూడ శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట



వేస్తోందని, అర్హులైన పేదలకు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక, సామాజిక భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడు తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బామిని, ఉపసర్పంచ్ జగన్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శశికాంత్ రెడ్డి, నడికూడ శేఖర్, గ్రామ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గానికి 4,733 కొత్త పింఛన్లు

**-మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం: సీతక్క**

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 21ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.శనివారం మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, నూతనంగా మంజూరైన పింఛన్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) ఫేజ్-1 రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్త పింఛన్ల మంజూరు కోసం ప్రభుత్వం దాదాపు రెండు నెలల పాటు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించడంతో పాటు పలు మార్లు గడువు పొడిగించిందన్నారు. తొలుత 4.50 లక్షల దరఖాస్తులు రాగా,అనంతరం మరో 13 వేల మందిని అదనంగా గుర్తించామని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, ఎయిడ్స్, డయాలసిస్, బోధకాలు,తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4.75 లక్షలకు పైగా కొత్త పింఛన్ల నగదును ఈ నెల 26న లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు.మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తు న్నామని,ఒక్కో సంఘానికి రూ. 10 లక్షల నుంచి అవసరాన్ని బట్టి రూ. 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.మహిళలు చిన్న వ్యాపా రాలు, మొబైల్ టిఫిన్ కేంద్రాలు,కుట్టు కేంద్రాలు,దుకాణాలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు .మహిళలకు భద్రత,గౌరవం,ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుమీద మంజూరు చేస్తున్నామని, రేషన్ కార్డులను సైతం మహిళల పేరుమీద అందిస్తు న్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు అంది స్తున్నామని వివరించారు.మహేశ్వరం నియోజకవ ర్గంలో 4,733 కొత్త పింఛన్లు, రంగారెడ్డి జిల్లాలో మొత్తం 30,215 పింఛన్లు అందజేస్తున్నట్లు



మంత్రి వెల్లడించారు. నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించామని, మరిన్ని పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపార కేంద్రాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా సహక రించాలని, పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో లబ్ధిదా రులకు తాగునీరు, భోజనం తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**-ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వితంతువులు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు తదితర అర్హులకు కొత్త పింఛన్లు అందించడం సంతోషకరమన్నారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి చేయూత నందించేందుకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు సైతం పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్త పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్,జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డాక్టర్ కిరణ్మయి,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి,పీడీ డీఆర్డీఏ శ్రీలత,మహేశ్వరం ఎంపీడీఓ శారదమ్మ, సర్పంచులు,ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం!

**-నాగారం గ్రామ సర్పంచి గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి**



(జనగామ నవంబర్ 21 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా లింగాల గణపురం మండలం, నాగారం, గ్రామంలో ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి భరోసా కల్పించడం, ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక అండగా నిలవడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ ఉపసర్పంచ్ బొట్ల హరీష్ పంచాయతీ కార్యదర్శి మధు జైపో మేడం తులసి, గ్రామ పెద్దలు, రైతులు గొల్లపల్లి అఖిల్, ఉలెంగుల శ్రీను, బొట్ల యాదగిరి, బొట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ భీమా పథ కం పేదోళ్ల పాలిటవరం. కౌన్సిలర్ జాలిగం విష్ణేష్

తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026



ఇందిరమ్మ కుటుంబ భీమా పథ కాన్ని 22వ వార్డులో స్థానిక కౌ న్సిలర్ జాలిగం విష్ణేష్ ప్రారం భించడం జరిగింది. అర్హులకు ఆన్లైన్ లో స్వయంగా నమోదు చేసి, దాని ద్వారా ప్రభుత్వం క ల్పించే ప్రయోజ నాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లా డుతూ.. ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం పేదోళ్ల పాలిట వరమని,దీనిని అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని, నిన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారం భించడం జరిగింది,ప్రతి రోజు ఇందిరా నగర్లోని కమ్యూనిటీ హాలులో అధికా రులు అందుబా టులో ఉండి వివరాలు నమోదు చేస్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీకాంత్,ప్రణయ్,శ్రీధర్ నాయకు లు తోట కార్తిక్,సళ్ళ యాదగిరి, మహేందర్,బిక్షపతి,శివతేజ తది తరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి బీఆర్ఎస్ అండ



కుత్బుల్లాపూర్: నవంబర్ 21: తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ. వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంర్ఫ్ ) ఎల్వోసీ ద్వారా మంజూరైన రూ.2,15,000/- ఎల్ఓసీని జీడిమెట్ల 132వ (287)డివిజన్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ కి చెందిన కూకట్ల సుధాకర్ గా/గా మల్లయ్య కు చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు అందచేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, అవసరమైన సమయంలో అండగా నిలవడమే బీఆర్ఎస్ ప్రజాసేవ లక్ష్యమని తెలిపారు.పేద ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తూ, సీఎంర్ఫ్ ద్వారా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సిద్దిరాములు, సుధాకర్ గౌడ్ సమ్మయ్య నేత, ఆటో బలరాం చంద్రశేఖర్ రెడ్డి మహిళా నాయకురాలు అరుణా రెడ్డి కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-స్థానిక మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్.**

ఎల్.బి.నగర్,నవంబర్ 21,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



నాగోల్ డివిజన్ పరిధిలోని పి.బి.ఆర్ మరియు ఎగ్గే మల్లేశం గార్డెన్స్‌లో నిర్వహించిన వివిధ శుభకార్యాలకు హాజరై, ఆయా కుటుంబ సభ్య లను ఆత్మీయంగా పలకరించి, శుభాకాంక్షలు తెలిపిన నాగోల్ డివిజన్ మాజీ స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, ప్రేమ్, తదితరులు పాల్గొని శుభకార్యాల్లో భాగస్వాములయ్యారు.

## హైదరాబాద్ చింతల్, పద్మనగర్ ఫేస్-2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో నీటి సంక్షోభంపై అవగాహన ర్యాలీ

**– నీటి పొదుపుపై శ్రీనిధి గ్లోబల్ స్కూల్ స్టూడెంట్స్ అవగాహన 'రన్'**

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ :

నగరంలో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్టూడెంట్స్ 'రన్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా స్టూడెంట్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, నల్లపాటి రాజేశ్వరి, స్కూల్ ప్రిన్సిపాల్ కోమల దేవి మాట్లాడుతూ.. నీటి వనరులను వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని, భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నీటి సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ తో పాటు స్కూల్ ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్స్ పాల్గొన్నారు.








బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,25,160 10gms
22 kt ₹ 1,14,650 10gms
SILVER ₹ 1,55,900 1kg
Contact: 6309 111299 | 99120 10888


## ఇందిరమ్మ జీవిత బీమా పై అవ గాహన సదస్సు

**-ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి**

**-చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ పిలుపు.**

తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026



భువనగిరి మున్సిపాలిటీ పరిధి లోని 18,35వ వార్డుల్లో ఇందిర మ్మ జీవిత బీమా పథకంపై అవ గాహన కార్యక్రమం ఘనంగా జరిగింది.18వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యం లో,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ అధ్యక్ష తన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్ మాట్లా డుతూ..ఈ పథకం ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వచ్చి న గొప్ప పథకం.ప్రతి కుటుంబం లో ఒకరికి 5 లక్షల బీమా ప్రభు త్వమే ఉచితంగా కల్పిస్తోంది. మీరు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదు.18 నుండి 59 ఏళ్ల వయస్సు ఉన్న ప్రతి ఒక్క రూ అర్హులే.కులం,మతం తేడా లేదు. నవంబర్ 19 నుండి డిసెం బర్ 18 వరకే గడువు ఉంది. కాబట్టి 18, 35వ వార్డుల్లోని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగాసభ్యత్వం నమోదు చేసుకోవాలి అని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగాళ్ళ పల్లి రవి కుమార్ 18వ వార్డు కౌన్సిలర్ పాశం అమర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు కార్యకర్తలు, మహిళలు,స్థానిక ప్రజలు మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్,నవంబర్ 21,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



నాగోల్ డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీలో నివాసముండే రవి,శిరీష దంపతుల కుమారులు వరుణ్ తేజ్(8 సంవత్సరాలు) మహేష్(6 సంవత్సరాలు)గత అక్టోబర్ 31వ తేదీ నుంచి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ స్థానిక నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చిన్నారుల నివాసానికి వెళ్లి వారి తల్లిదండ్రులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.అనంతరం నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తో మాట్లాడుతూ తప్పిపోయిన చిన్నారుల ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించి వారిని క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారుల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకొని,వారికి త్వరగా ఊరట కలిగించాలని విజ్ఞప్తి చేశారు.ఇట్టి కార్యక్రమంలో పి.ఎం. ఆర్.రాజు,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జాతీయ మహాసభ లకు బయలుదేరిన నలుగురు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధులు




తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026

బెంగళూరులో ఈ నెల 22,26 వరకు నిర్వహించే ఎయిట్ యు సి 43వ జాతీయ మహాసభలకు యాదాద్రి భువనగిరి జిల్లా నుం చి నలుగురు ప్రతినిధులు ఎన్ని కయ్యారు. వీరిలో ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎం. డి. ఇమ్రాన్,జిల్లా ఆఫీస్ బేరర్స్ సామల శోభన్ బాబు,గనబోయి న వెంకటేష్,ముంతాజ్ బేగం ఉన్నారు. వీరు జిల్లా ప్రతినిధు లుగా జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి ట్రైన్ ద్వారా బెంగళూరుకు బయలుదేరారు. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా కార్మిక రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక హక్కుల పరి రక్షణ,నాలుగులేబర్ కోడ్‌ల రద్దు కార్మికుల సంక్షేమం,భవిష్యత్ కా ర్మిక ఉద్యమ కార్యాచరణ తది తర అంశాలపై చర్చించనున్నార ని ఇమ్రాన్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి నలుగు రు ప్రతినిధులు జాతీయ మహా సభలకు ఎన్నికై పాల్గొ నడం పట్ల ఏఐటీయూసీ నాయకులు, కార్మి క సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడ మే లక్ష్యం

**-107 ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026

భువనగిరి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వ హించిన కార్యక్రమంలో పట్టణా నికి మంజూరైన 107 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు ప్రొసీడింగ్స్‌ను భువనగిరి నియో జకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారుల కు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ..రాష్ట్రంలో ప్రజా ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత పేద,మధ్యతరగతి కుటుం బాలసం క్షేమానికిఅత్యంత ప్రాధా న్యతనిస్తూ అనేక సంక్షేమ పథ కాలను అమలు చేస్తోందని తెలి పారు. ముఖ్యం గా సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అండ గా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా యకత్వంలోని ప్రభుత్వం ఇంది రమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తోందని పేర్కొ న్నారు.ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల అని,ఆ కలను నిజం చేయడ మే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధా న ఉద్దేశమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులను పారద ర్శకంగా ఎంపిక చేసి విడతల వారీగా ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహా యాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతా ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాల ని లబ్ధిదారులకు సూచించారు.భువనగిరి పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరం తరం కృషి చేస్తానని, నియోజక వర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుం బానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో తమ సొంతింటి కల నెరవేరను న్న నేపథ్యంలో లబ్ధిదారులు సం తోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలియజే సారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి- రవి కుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు,కమిషన ర్ చంద్రప్రకాష్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,పట్టణ కాం గ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు,కో అప్షన్ సభ్యులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొ న్నారు.



## శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషి మాత దేవాల యంలో అన్న ప్రసాదం

తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026



శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషిమాత దేవాల యంలో అన్న ప్రసాద మునకు సహకరించిన దాతలు రంగా కృష్ణ మూర్తి 25 కేజీ బ్యాగ్ డొప్ప హరికృష్ణ కూరగాయలు ఇ వ్వడం జరిగింది. అన్నప్రసాద దా తలకు ఆభక్తాంజనేయ స్వామి కృపా కటాక్షాలు ఆయురారోగ్యం ఐశ్వర్యం కలగాలి. భక్తులు అధిక సంఖ్యలో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నా రు.ఈ కార్యక్రమంలో దేవాలయ క మిటీ చైర్మన్ చాగంటి సురేష్,ధ ర్మకర్తలు రామాంజనేయులు,వ డిచర్ల మల్లేశం,నాగారం శంకర్, గుర్రం ప్రమీల, పచ్చల కట్ట సోమే శ్వర ఆలయ డైరెక్టర్ స్వాతి,శ్రీ కాంత్ హెడ్ కానిస్టే బుల్ వినయ్ భాస్కర్, వీరాంజనేయ జనరల్ స్టోర్ వారు పాల్గొనడం జరిగింది.

## సమీక్షా అకాడమీ హైదరాబాద్

(వరంగల్ నవంబర్ 21 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



వరంగల్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ కాకతీయ యూనివర్సిటీ వారు సంయుక్తంగా ఎస్సై రిక్రూట్మెంట్ అభ్యర్థులు కొరకు గ్రాండ్ మోక్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ పరీక్ష ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ Prof. రామచంద్రం, అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. పుల్ల శ్రీనివాస్ ప్రారంబి ంచారు.ఈ పరీక్ష కి సుమారు 300 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని సమీక్షా అకాడమీ డైరెక్టర్స్ డాక్టర్ కే వాసు ,A. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అభ్యర్థులు కొరకు పోటీ పరీక్షలు మరియు ఎస్సై రిక్రూట్మెంట్ గురించి Prof గణేష్ విలువైన సమాచారం అందించడం జరిగింది. ఈ నెల 24 మరియు 26 తేదీ ల లో ఇంకా రెండు గ్రాండ్ టెస్ట్స్ నిర్వహిస్తామని సమీక్షా అకాడమీ డైరెక్టర్స్ తెలిపారు.

# మౌలిక వసతుల ఏర్పాటు...మరింత అభివృద్ధికి తోడ్పాటు

కుత్బుల్లాపూర్ : నవంబర్ 21 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట డివిజన్ లో 4.00 కోట్ల రూపాయల నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా దేవమ్మ బస్తి, మైసమ్మ నగర్, వాంబే కాలనీ, భూదేవి హిల్స్, మద్దూర్ నగర్, సీసాల బస్తి, రింగ్ బస్తి, భగత్ సింగ్ మార్గ్ వంటి ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు, మన అభివృద్ధి సాధ్యమని అన్నారు మౌలిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో జగద్గిరిగుట్ట డివిజన్లోని ప్రతి కాలనీలో పూర్తిస్థాయి మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, పార్టీ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆయా కాలనీల వాసులు బనవేశ్వర్, మహేందర్, బ్రహ్మానంద చారి, ముఖేష్, రవి సాగర్, విటల్, త్రివేణి, మల్లాచారి, సురేష్, రాము, ముంతాజ్ అలీ, పాషా బాయ్, రాములు, రషీద్, ఆజమ్, మహమూద్, హాజీ, చంద్రశేఖర్, రాజేష్, విగ్నేష్, గణేష్ గౌడ్, పాపులు గౌడ్, యాదగిరి, మల్లారెడ్డి, శోభ, మంజుల, సీనియర్ నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు మెట్ల శీను, శశిధర్, జై హింద్, సాజిత్, ముంతాజ్, నాగరాజు, కయ్యూం, ఎర్ర లక్ష్మయ్య, మహేందర్, మహమ్మద్, సన్నీ, కన్నప్ప, అయోధ్య, అంజయ్య, పరశురాం, శీను తదితరులు పాల్గొన్నారు.

**నర్సింగరావు కుమారులు నిఖిల్ గౌడ్ వరుణ్ గౌడ్ కన్నె స్వాములు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎస్ సి చైర్మన్**



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 21

వివేకానంద నగర్ డివిజన్ వివేకానంద నగర్ కాలనీలో జి నర్సింగరావు కుమారులు నిఖిల్ గౌడ్ వరుణ్ గౌడ్ కన్నె స్వాములు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎస్ సి చైర్మన్ గారు విచ్చేసి అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్ జనంపల్లి పురంధర్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ చంగల్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీధర్ ప్రసాద్ సూర్య నారాయణ లక్ష్మీనారాయణ సి కె రెడ్డి తదితరులు పాల్గొని అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని పూజలు నిర్వహించారు పూజ అనంతరం తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మొట్టమొదటిసారి కన్య స్వాములు ఏర్పాటు చేసి కార్యక్రమానికి భారీ ఎత్తున స్వాములు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని స్వాములు భక్తులకు స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యాలతో అయ్యప్ప స్వామి ఆశీస్సులు సుఖ సంతోషాలతో నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఎమ్మెల్యే గాంధీ కోరుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములకు భక్తులకు పేరుపేరునా జి నర్సింగరావు అభినందనలు తెలిపార.

## మహిళాశిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖకు చెందిన ఇంటర్వ్యూలు



తెహెల్కా న్యూస్ భువనగిరి 21-11-2026

జిల్లాకలెక్టర్ యాదాద్రి భువనగిరి ఆదేశాల మేరకు.జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సం క్షేమ శాఖకు చెందిన ఐసిడిఎస్ రామన్నపేట ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మండలాలు వలిగొండ.చౌటుప్పల్.నారాయణపూర్.రామ న్నపేట మండలాలకు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. పైన తెలిపిన మండలాలకు సం బంధించి ఖాళీగా ఉన్న10 అంగ న్వాడి టీచర్ పోస్టులకు గాను 78మంది అర్హత సాధించిన వారి కి ఇంటర్వ్యూలునిర్వహించారు. ఖాళీగా 4 ఆయా పోస్టులకు గా ను అర్హత సాధించిన 11 మంది దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెలెక్షన్ కమిటీ మెంబర్లు అయిన జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్.జిల్లా వైద్యాధి కారి మనోహర్,సిడిపిఓ పారిజా త,జిల్లా సంక్షేమ అధికారి కార్యా లయ సిబ్బంది, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో బిజెపి ఎస్సీ మోర్చా సమావేశం

**-రాజ్యాంగ దినోత్సవం పై దిశా నిర్దేశం చేసిన జనగామ బిజెపి జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్**



(జనగామ నవంబర్ 21తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లాలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జనగామ జిల్లా అధ్యక్షులు బంధారపు యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ హాజరవడం జరిగింది ఈ సందర్భంగా చౌడా రమేష్ మాట్లాడుతూ. నవంబర్ 26 న జరిగే రాజ్యాంగ దినోత్సవం నాడు పెద్ద ఎత్తున జనగామ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని బిజెపి ఆధ్వర్యంలో దుస్తులవారిగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి బిజెపి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి పెద్దోజు జగదీష్ జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జి రాములు ఎస్సీ మోర్చా జిల్లా కోశాధికారి తుడుముల అనిల్ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుర్గా రాజ శివకుమార్ మరియు సోదరీమణులు రమాదేవి కళ్యాణి పాల్గొనడం జరిగింది.

# హైదరాబాద్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం

**-ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం!**

**-పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి -- డా. జి. హరిచరణ్..**

హైదరాబాద్ : నవంబర్ 21 తెహెల్కా న్యూస్ ;

హైదరాబాద్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గాలిలోని సూక్ష్మ కాలుష్య కణాలు (పీఎం2.5, పీఎం10), దుమ్ము, పొగ శ్వాసకోశ సమస్యలకు కారణమవుతున్నాయని, ముఖ్యంగా ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి వ్యాధులతో బాధపడేవారిలో సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని సీనియర్ వైద్యులు డా. జి. హరిచరణ్ హెచ్చరించారు.పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులతో బాధపడుతున్నవారు కాలుష్య ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిరంతర దగ్గు, ఆయాసం, ఛాతీలో బిగుతు, గురక, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు.కాలుష్యం అధికంగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం, బహిరంగ వ్యాయామాలు తగ్గించాలని, బయటకు వెళ్లాల్సి వస్తే ఎన్95 మాస్క్ ధరించాలని, ఇంట్లో దుమ్ము, పొగ లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించిన మందులు, ఇన్హేలర్లను క్రమం తప్పకుండా వాడాలని, వైద్యుల సలహా లేకుండా మందులు ఆపకూడదన్నారు. తీవ్రమైన ఆయాసం, ఛాతీనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే



వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో గుర్తింపు, సరైన చికిత్సతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. డా. జి. హరిచరణ్ అపాయింట్‌మెంట్: 9177492357 । 7207482227

## జయశాలి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి ఓ యు ఐ డైరెక్టర్ పి డి సుందర్ రావు జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ : నవంబర్ 21: తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట చంద్రగిరి నగర్ హైదరాబాద్ యూనివర్సల్ క్రైస్ట్ చర్చ్ ఆల్ ఇండియా టూ క్రిస్టియన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి ఓ యు ఐ డైరెక్టర్ పి డి సుందర్రావు 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొందరి పేదలకు, వృద్ధులకు, పిల్లలకు పండ్లు రగ్గులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జయశాలి చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తిరుమల దేవి మాట్లాడుతూ ఏసుక్రీస్తు తాను చేసిన సహాయాలను ఆధారంగా తీసుకొని మాకు నేర్పిన మాకు ఆత్మీయ తండ్రి జయశాలి అంకితంగా ఈ కార్యక్రమం నిర్వహించాము ఇలాగె మళ్ళీ వచ్చె ఏడు ఇంకా చాలా పెద్ద ఎత్తున నిర్వహించాలి అనుకుంటున్నాము జయశాలి చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్




తిరుమల దేవి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో బ్రదర్ వెంకట్, బ్రదర్ ప్రతాప్, మహేష్, అశోక్, అప్పారావు, ఏఐటిటిసి మేడ్చల్ జిల్లా కమిటీ ఉమెన్స్ రోజ్లిన్ రావు, రాజ్యలక్ష్మి, ప్రసన్న, శాంతి, సుమతి, శ్రీలత, ఎలిజిబెత్, కళ,వాణి, వాసవి పాల్గొన్నారు.

## హైటెక్స్‌లో 85వ IRCలో ఆకట్టుకుంటున్న Mageba అత్యాధునిక ఇంజనీరింగ్ సాంకేతికతలు

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ :

హైటెక్స్‌లో జరుగుతున్న 85వ IRC లో Mageba కంపెనీ తన అత్యాధునిక సాంకేతికతను ప్రదర్శిస్తోంది. ఈ సందర్భంగా Mageba బిజినెస్ డెవలప్ మెంట్ వైస్ ప్రెసిడెంట్ కథకళి గుప్తా మాట్లాడుతూ... మేము 1963 నుంచి ఇంజనీరింగ్ కనెక్షన్స్‌లి అందిస్తున్నామని, బ్రిడ్జిలు, భవనాలు, ఇండస్ట్రియల్ స్ట్రక్చర్లకు అవసరమైన స్ట్రక్చరల్ బేరింగ్స్, సైస్మిక్ డివైజెస్, ఎక్స్‌పాన్షన్ జాయింట్స్, స్ట్రక్చరల్ మానిట రింగ్ సొల్యూషన్స్‌ను అందిస్తున్నామని తెలిపారు. సౌత్ ఇండియాలోని అనేక ప్రధాన బ్రిడ్జి ప్రాజెక్టులతో పాటు దేశవ్యాప్తంగా ప్రతి మూలకు తమ సంస్థ సప్లై చేస్తోందని అన్నారు. భూకంపాల నుంచి బ్రిడ్జిలకు రక్షణ, ఎక్కువ మన్నిక కోసం Mageba టెక్నాలజీ




కీలకమని, 60 ఏళ్లకు పైగా ప్రపంచ అనుభవంతో భారత మౌలిక వసతుల అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్నామని పేర్కొన్నారు.

## హైదరాబాద్, టీజీఎస్‌పీడీసీఎల్ గాంధీ నగర్ సెక్షన్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న జి. సంతోష్ ఆనంద్ ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

నిందితుడైన అధికారి (AO), జి. సంతోష్ ఆనంద్, ఫిర్యాదుదారుని నివాసంలో రూ. 30,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. విద్యుత్ చోరీకి సంబంధించిన ఆరోపణల విషయంలో ఫిర్యాదుదారునిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు, ఈ అధికారి మొదట రూ. 50,000 లంచం డిమాండ్ చేశారు. ఆ తర్వాత దానిని రూ. 35,000కు తగ్గించి, చివరకు రూ. 30,000కు ఖరారు చేశారు. దాడి (ట్రాప్) సమయంలో, సదరు అధికారి లంచం సొమ్ము రూ. 30,000ను లెక్కించి, తన ప్యాంటు వెనుక ఎడమ జేబులో పెట్టుకున్నారు. ఆ తర్వాత అధికారులు ఆ జేబు నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, సదరు అధికారి తన హోదాను దుర్వినియోగం చేసి, అక్రమ ప్రయోజనం పొందేందుకు తన విధులను అక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వహించారు. నిందితుడిని అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచారు.

**టోల్ ఫ్రీ నంబర్: 1064**

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ ‘1064’ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంటుంది. ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.



## కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లావుడ్య చవాన్ లాల్ ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న లావుడ్య చవాన్ లాల్, ఫిర్యాదుదారుని నివాసంలో రూ. 10,000/- లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుదారుని కోడలికి ‘టీజీ చేయూత పెన్షన్ (వితంతు పింఛను)’ మంజూరు చేయించేందుకు, తన అధికారిక హోదాను ఉపయోగించి సహాయం చేసినందుకు ప్రతిఫలంగా ఆయన ఈ మొత్తాన్ని డిమాండ్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ. 10,000/- లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, ఆయన తన అధికారిక హోదాను దుర్వినియోగం చేసి, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను నిజాయితీ లేకుండా, అక్రమ పద్ధతిలో నిర్వహించారు. నిందితుడిని అరెస్టు చేసి, కరీంనగర్‌లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచారు.

**టోల్ ఫ్రీ నంబర్: 1064**

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, ప్రజలు ఏసీబీకి చెందిన 1064 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB)) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా



తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. ఫిర్యాదుదారుని పేరు వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

# బిజినెస్

## పాతాళానికి అమెరికా స్టాక్ మార్కెట్లు.. ఏఐ నష్టాల వేళ వెలుగు చూసిన భారత బలం!




కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భారీ పెట్టుబడులకు తగిన రాబడులు రావట్లేదన్న ఆందోళనలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ప్రధానంగా టెక్ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలతో నాస్‌డాక్ 100 సూచీ భారీగా పతనమైంది. మార్చి 2020లో కరోనా మహమ్మారి సమయంలో నమోదైన పతనం తర్వాత, మళ్లీ ఆ స్థాయి నష్టాలను ఈ వారంలో చవిచూసింది. దశాబ్దాలుగా వాల్‌స్ట్రీట్‌లో కొనసాగుతున్న పెట్టుబడుల జోరు క్రమంగా తగ్గుతోందన్న భయాలు మదుపర్లను కలవరపె డుతున్నాయి. దీంతో రిస్క్ తీసుకోలేని ఇన్వెస్టర్లు సురక్షితమైన ప్రభుత్వ బాండ్లు, కరెన్సీల వైపు పరుగులు తీస్తున్నారు. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో ఎస్ అండ్ పీ 500 సూచీ 3.7 శాతం పడిపోయి వరుసగా ఏడో రోజు నష్టాలను నమోదు చేసింది. దీంతో ఈ సూచీ కరెక్షన్ పరిధిలోకి ప్రవేశించింది. నాస్‌డాక్ 100 సూచీ ఏకంగా 5.6 శాతం మేర కుదేలైంది. సెమీకం డక్టర్లు, ఏఐ అనుబంధ షేర్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దిగ్గజ చిప్‌మేకర్ ఎన్విడియా అకౌంటింగ్ వ్యవహారాలపై అమెరికా నియంత్రణ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయన్న వార్తలతో ఆ కంపెనీ షేరు విలువ 14 శాతం పడిపోయింది. కొత్తగా లిస్టయిన ఆంథ్రోపిక్ పీబీసీ షేరు కూడా 8 శాతం క్షీణించి ఆరంభ లాభాలను కోల్పోయింది. ఈ అమ్మకాల తుపాను క్రిప్టోకరెన్సీలు, లోహాలు, వర్ధమాన మార్కెట్లకూ విస్తరించింది. దీంతో మార్కెట్ తీవ్ర అస్థిరతకు లోనైంది. బిట్‌కాయిన్ 5.1 శాతం తగ్గి 58,333 డాలర్లకు పడిపోగా, ఈథర్ 8 శాతం పతనమై 1,601 డాలర్లకు చేరింది.

## మూడు రోజులు బ్యాంకులు బంద్.. ఖాతాదారులకు అలర్ట్!




బ్యాంకు ఖాతాదారులకు ముఖ్య గమనిక. వచ్చే వారం (నవంబర్ 22 నుంచి 28 వరకు) బ్యాంకులకు పలు సెలవులు ఉన్నాయి. ముఖ్యమైన పనుల కోసం బ్యాంకులకు వెళ్లాలనుకునే వారు ఈ సెలవుల జాబితాను ముందుగా చూసుకోవడం మంచిది. లేదంటే అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. గురునానక్ జయంతి, నాలుగో శనివారం వంటి కారణాలతో దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్యాంకులు మూతపడనున్నాయి.

సెలవుల వివరాలు:

నవంబర్ 23 (సోమవారం):

సెంగ్ కుట్ స్నెమ్ సందర్భంగా కేవలం షిల్లాంగ్‌లో మాత్రమే బ్యాంకులకు సెలవు ప్రకటించారు.

నవంబర్ 24 (మంగళవారం):

గురునానక్ జయంతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబై, కోల్‌కతా, భోపాల్, చండీగఢ్, జైపూర్, కాన్పూర్, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో బ్యాంకులు పనిచేయవు.

నవంబర్ 27 (శుక్రవారం):

కనకదాస జయంతి సందర్భంగా బెంగళూరులో బ్యాంకులకు సెలవు.

ఇక నవంబర్ 28వ తేదీ నెలలో నాలుగో శనివారం కావడంతో దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు ఉంటుంది.

బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ, ఖాతాదారులు ఆన్‌లైన్ సేవలను యథావిధిగా వినియోగిం చుకో వచ్చు. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకిం గ్, ఏటీఎం సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. ప్రాంతీయ పండుగలను బట్టి ఆర్‌బీఐ క్యాలెండర్ ప్రకారం రాష్ట్రాలవారీగా సెలవులు మారుతుంటాయి. కాబట్టి, బ్యాంకులకు వెళ్లే ముందు సెలవుల వివరాలు తెలుసుకోవడం ఉత్తమం.

## క్లెయిమ్‌ల విషయంలో స్టార్ హెల్త్‌కు రూ.2 కోట్ల జరిమానా విధించిన ఐఆర్‌డీఏఐ




ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థ 'స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్'కు భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ భారీ జరిమానా విధిం చింది. హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ల పరిష్కారంలో నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను రూ. 2 కోట్ల పెనాల్టీ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నిరాధా రమైన కారణాలతో క్లెయిమ్‌లను తిరస్కరించడం, పాలసీ నిబంధనలకు విరుద్ధంగా కోతలు విధించడం వంటి తీవ్రమైన లోపాలను ఐఆర్‌డీఏఐ గుర్తించింది. 2022లో నిర్వహించిన తనిఖీల ఆధారంగా ఐఆర్ డీఏఐ ఈ చర్యలు చేపట్టింది. ఈ వ్యవహారంలో 2024 డిసెంబర్‌లో షో-కాజ్ నోటీసు జారీ చేసి, 2025 జూన్‌లో విచారణ జరిపిన అనంతరం తుది ఆదేశాలను వెలువరించింది. కొవిడ్-19 క్లెయిమ్‌లు సహా అనేక బీమా క్లెయిమ్‌లను స్టార్ హెల్త్ అన్యా యంగా తిరస్కరించిందని నియంత్రణ సంస్థ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. క్లెయిమ్‌ల తిరస్కరణకు లేదా కోతలకు గల కారణాలపై పాలసీదారులకు సరైన సమాచారం ఇవ్వలేదని, దీనివల్ల వారు సంస్థ నిర్ణయాన్ని సవాలు చేసే అవకాశాన్ని కోల్పోయారని స్పష్టం చేసింది.క్లెయిమ్‌ల తిరస్కరణకు సంబంధించి రూ. కోటి, నిబంధనలకు విరుద్ధంగా కోతలు విధిస్తూ పారదర్శకత పాటించనందుకు మరో రూ. కోటి చొప్పున మొత్తం రూ. 2 కోట్ల జరిమానా విధించారు. అంతేకాకుండా, నెట్‌వర్క్ ఆసుపత్రులతో కుదుర్చు కున్న ఒప్పందాల ప్రకారం లభించే రాయితీలను (డిస్కౌంట్లు) బిల్లుల్లో చూపించకపోవడంపై కూడా ఐఆర్‌డీఏఐ తీవ్రంగా స్పందించింది. క్లెయిమ్ సెటిల్ మెంట్ లేఖలలో అనుమతించిన, తిరస్కరించిన, చెల్లించని మొత్తాలను విడివిడిగా, స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించింది. సంస్థ చేపట్టిన దిద్దుబాటు చర్యలను పరిగణనలోకి తీసుకున్న ఐఆర్‌డీఏఐ, ఈ ఆదేశాలను బోర్డు ముందు ఉంచి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని స్టార్ హెల్త్ యాజమాన్యాన్ని ఆదేశించింది.

## ఊహించని నిర్ణయం: ధోనీ రిటైర్మెంట్‌పై జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు




టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఐపీఎల్‌లో ఆటగాడిగా తన ప్రయాణానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టుతో సుదీర్ఘ అనుబంధం ఉన్న ధోనీ, ప్లేయర్‌గా రిటైర్మెంట్ తీసుకుని 2027 సీజన్ నుంచి జట్టు మెంటార్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ అనూహ్య నిర్ణయంపై సీఎస్‌కే హెడ్ కోచ్ జహీర్ ఖాన్ స్పందిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకు న్నాడు. ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం వ్యక్తిగతంగా తనను ఆశ్చర్యానికి గురిచేసిందని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. అయితే ఏ సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలో ధోనీకి బాగా తెలుసని చెప్పాడు. పిక్క కండరాల గాయం కారణంగా ధోనీ 2026 ఐపీఎల్ సీజన్‌కు పూర్తిగా దూరమయ్యాడు. అతడు చివరిసారిగా 2025 సీజన్‌లో మైదానంలో కనిపించాడు. నవంబర్ 17న ప్లేయర్ రిటెన్షన్ జాబితా విడుదలైన సమయంలో ధోనీని మెంటార్‌గా నియమిస్తున్నట్లు సీఎస్‌కే యాజమాన్యం ప్రకటించింది. 2008 నుంచి 19 సీజన్ల పాటు ఐపీఎల్‌లో కొనసాగిన ధోనీ, మొత్తం 278 మ్యాచ్‌లలో 5,439 పరుగులు సాధించాడు. కెప్టెన్‌గా సీఎస్‌కే జట్టుకు 5 ఐపీఎల్ టైటిళ్లు, 2 ఛాంపియన్స్ లీగ్ ట్రోఫీలను అందిం చాడు. ఆటగాడిగా బరిలోకి దిగకపోయినా, రాబోయే సీజన్లలో మెంటార్‌గా అతడు ఇచ్చే సూచనలు జట్టుకు కొండంత బలాన్నిస్తాయని యాజమాన్యం భావిస్తోంది.

# స్పోర్ట్స్

## వరుసగా మూడో కప్ప కొడతాం చరిత్ర సృష్టిస్తాం: ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్




ఐపీఎల్ 2027 సీజన్‌లో వరుసగా మూడోసారి టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించడంపై డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ధీమాగా ఉంది. డిసెంబర్ 16న జరగనున్న మినీ వేలానికి ముందు జట్టు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లపై హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాడు. తమ కోర్ టీమ్‌తో హ్యాట్రిక్ టైటిల్ సాధిస్తామని విశ్వాసం వెలిబుచ్చాడు.మినీ వేలానికి ముందు ఆర్సీబీ తమ టైటిల్ విన్నింగ్ జట్టులోని కీలక సభ్యులతో సహా మొత్తం 20 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. రూ. 14.15 కోట్ల పర్స్‌తో వేలంలోకి అడుగుపెట్టనుంది. జట్టులో ఇంకా ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. తక్కువ పర్స్‌తో వేలానికి వెళ్తున్నప్పటికీ, తమ వద్ద పటిష్ఠమైన జట్టు ఉండటం సానుకూలాంశమని ఫ్లవర్ అన్నాడు.'జియోస్టార్'తో మాట్లాడుతూ ఫ్లవర్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. "గత రెండు సీజన్లు మాకు అద్భుతంగా గడిచాయి. ఈ సైకిల్‌లో మూడో ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. మా ప్రస్తుత జట్టుతో ఎంతో నమ్మకంగా ఉన్నాము. వేలంలో జట్టును మరింత మెరుగుపరచడం మా బాధ్యత. అయితే, ఇతర జట్లతో పోలిస్తే మా వద్ద ఖర్చు చేసేందుకు తక్కువ డబ్బు ఉంది. అయినా మేం దాని గురించి ఆందోళన చెందడం లేదు. ఎందుకంటే గత రెండేళ్లుగా అద్భుతంగా రాణించిన మా కోర్ టీమ్‌ను అట్టిపెట్టుకున్నాం. ఈ కలయిక 2027లో కూడా మాకు బాగా పనిచేస్తుందని ఆశిస్తున్నాం. వరుసగా మూడు టైటిళ్లు గెలిచి చరిత్ర సృష్టించేందుకు ఇది మాకు చాలా ముఖ్యమైన సీజన్" అని ఫ్లవర్ వివరించాడు.

## సచిన్ టెండూల్కర్ కూతురు సారా పెళ్లిపై మళ్లీ పుకార్లు.. ఈసారి వార్తల్లోకి యువ హీరో





క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ వివాహం గురించి సోషల్ మీడియాలో సరికొత్త ప్రచారం మొదలైంది. బాలీవుడ్ ప్రముఖ నటుడు సన్నీ డియోల్ కుమారుడు, యువ నటుడు రాజ్‌వీర్ డియోల్‌తో సారా వివాహం జరగనుం దంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్), 'రెడ్డిట్'లలో వైరల్ అయిన కొన్ని పోస్టుల ఆధారంగా ఈ ఊహాగానాలు పుట్టుకొచ్చాయి. వీరిద్దరికీ త్వర లోనే సంబంధం కుదరనుందని, 2027లో పెళ్లి జరిగే అవకాశం ఉందని ఆ పోస్టుల్లో పేర్కొన్నారు. ఈ వార్తలు కాస్తా ఇంటర్నెట్‌లో విపరీతంగా వ్యాపిం చడంతో పలు ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్లలో కథనా లు వెలువడ్డాయి. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టమవుతోంది. సారా టెండూల్కర్, రాజ్‌వీర్ డియోల్ వివాహం గురించి వస్తున్న వార్తలపై అటు టెండూల్కర్ కుటుంబం కానీ, ఇటు డియోల్ కుటుంబం కానీ ఎలాంటి అధికారిక ప్రకట న చేయలేదు. ఇరు కుటుంబాల నుంచి ఎలాంటి ధ్రువీకరణ లేకపోవడంతో ఇవన్నీ పూర్తిగా నిరాధా రమైన పుకార్లుగానే తెలుస్తోంది. గతంలోనూ సారా టెండూల్కర్ వ్యక్తిగత జీవితంపై పలుమార్లు ఇలాంటి వదంతులు వచ్చాయి. టీమిండియా యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌తో ఆమె పేరును ముడిపెడుతూ వార్తలు వచ్చినా, వాటిపై కూడా ఎప్పుడూ అధికారిక స్పష్టత రాలేదు. ప్రస్తుతం రాజ్‌వీర్ డియోల్‌తో వినిపిస్తున్న పెళ్లి వార్తలు కూడా కేవలం సోషల్ మీడియాకే పరిమితమైన ఊహాగానాలు మాత్రమేనని తెలుస్తోంది.

# పెదనాన్న సినిమాకు అరుదైన గౌరవం
# భావోద్వేగానికి గురైన ప్రభాస్

ఎన్ని సంవత్సరాలు గడిచినా కొన్ని కథలు ఎప్పటికీ నిలిచిపోతాయని అగ్ర కథానాయకుడు ప్రభాస్ అన్నారు. తన పెదనాన్న కృష్ణంరాజు నటించిన క్లాసిక్ చిత్రం 'భక్త కన్నప్ప'కు 57వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో (ఇఫీ) అరుదైన గౌరవం దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బాపు దర్శకత్వంలో కృష్ణంరాజు, తన తండ్రి ఉప్పలపాటి సూర్యనారాయణ రాజు నిర్మించిన ఈ చిత్రం 'ఇఫీ'లో ప్రదర్శితం కావడంపై ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. "నేను చూస్తూ పెరిగిన సినిమా ఇది. పెదనాన్న నటించి, గోపీకృష్ణ మూవీస్ నిర్మించిన ఈ చిత్రానికి బాపు గారు ప్రాణం పోశారు. ఏళ్లు గడిచినా కొన్ని కథలు నిత్యనూతనంగా ఉంటాయి. 'భక్త కన్నప్ప' చిత్రాన్ని ఇఫీలో వేడుకగా జరుపుకుంటున్నందుకు గర్వంగా ఉంది. ఇది ఒక అందమైన వారసత్వం, నిజమైన గౌరవం" అని ప్రభాస్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ క్లాసిక్ చిత్రం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా దీన్ని ప్రదర్శిస్తున్నారు. ఇక, ప్రభాస్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఫౌజీ' ఒకటి. ఈ చిత్రం టీజర్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్, హిట్లర్ మధ్య జరిగిన సంభాషణ ఆసక్తి రేపుతోంది. భారతీయుల రక్తంలో బానిసత్వం ఉందని హిట్లర్ అనగా, 'ఫౌజీ' అనే భారత గూఢచారి పరాక్రమాన్ని నేతాజీ ఉదాహరణగా చూపుతారు. భగవద్గీత ఆధారంగా అతడు సృష్టించిన కోడ్‌ను ఛేదించడం బ్రిటిష్ వారికి కూడా సాధ్యం కాలేదని వివరిస్తారు. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## శ్రద్ధా కపూర్‌కు క్షమాపణలు చెప్పిన సల్మాన్ ఖాన్.. అసలు ఏం జరిగింది?

బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎదురైన అనూహ్య పోటీపై స్టార్ హీరో సల్మాన్ ఖాన్ స్పందించాడు. తన తాజా చిత్రం 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్', శ్రద్ధా కపూర్ నటిస్తున్న 'ఈత' సినిమాలు రెండూ డిసెంబర్ 4న ఒకే రోజు విడుదలవుతుండటంపై విచారం వ్యక్తం చేశాడు. అదే తేదీన శ్రద్ధా సినిమా విడుదలవుతున్న విషయం విడుదల తేదీ ప్రకటించే సమయంలో తనకు తెలియదని సల్మాన్ వెల్లడించాడు. ఈ విషయం తెలిసిన వెంటనే స్వయంగా ఆమెకు ఫోన్ చేసి క్షమాపణలు చెప్పినట్లు తెలిపాడు.ఏబీపీ న్యూస్‌తో మాట్లాడిన సందర్భంగా సల్మాన్ ఈ వివరాలను పంచుకున్నాడు. డిసెంబర్ 4న శ్రద్ధా సినిమా రిలీజ్ అవుతోందని ముందే తెలిసి ఉంటే, క్లాష్ రాకుండా తాను కచ్చితంగా వేరే తేదీని ఎంచుకునేవాడినని చెప్పాడు. ఆమె చిన్నప్పటి నుంచి తమ కళ్ల ముందే పెరిగిందని గుర్తుచేసుకున్నాడు. అందుకే పరిస్థితిని అర్థం చేసుకుని నేరుగా ఫోన్ చేసి మాట్లాడానని అన్నాడు. శ్రద్ధా కూడా ఎంతో హుందాగా స్పందిస్తూ.. రెండు చిత్రాలు ఒకేసారి వచ్చినా బాక్సాఫీస్ వద్ద తగినంత ఆదరణ దక్కుతుందని భరోసా ఇచ్చినట్లు సల్మాన్ పేర్కొన్నాడు. ఆమె సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని ప్రేక్షకులను కోరుతూ ఆమె ప్రాజెక్ట్‌కు మద్దతు పలికాడు. సల్మాన్ ఖాన్ నటించిన 'మాతృభూమి' చిత్రం యూఏ 16+ సెన్సార్ సర్టిఫికెట్ పొందింది. దేశ సరిహద్దుల్లో పోరాడే కల్నల్ సందీప్ శౌర్యం, ఆయన వెన్నంటే ఉండి కుటుంబాన్ని నడిపించే భార్య త్యాగం నేపథ్యంలో ఈ కథ సాగనుంది. మరోవైపు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఈత' చిత్రంలో శ్రద్ధా కపూర్ మహారాష్ట్ర ప్రసిద్ధ లావణి కళాకారిణి విఠాబాయి భౌ మాంగ్ నారాయణ్‌గావ్కర్ పాత్రను పోషించారు. మాడాక్ ఫిల్మ్స్, కత్‌పుత్లీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రణ్‌దీప్ హుడా, నానా పటేకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## కోట్లు పోసి కొన్న లగ్జరీ ఇల్లును తొమ్మిది రోజుల్లోనే అమ్మేసిన 'స్పైడర్ మ్యాన్' హీరోయిన్

'స్పైడర్ మ్యాన్' సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటి కిర్‌స్టన్ డంస్ట్. ఆమెకు చెందిన ఓ విలాసవంతమైన ఇల్లు కొన్ని సంవత్సరాల క్రితం భారీ ధరకు అమ్ముడై, మరోసారి వార్తల్లో నిలిచింది. లాస్ ఏంజిల్స్‌లోని టోలుకా లేక్ వద్ద ఉన్న ఈ ఇంటిని ఆమె 2019లో సుమారు 4.55 మిలియన్ డాలర్లకు (అప్పటి మారకం విలువ ప్రకారం రూ. 32 కోట్లకు పైగా) విక్రయించారు.ఎకిర్‌స్టన్ 2001లో ఈ ఇంటిని 2.6 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. సుమారు 18 ఏళ్లు నివసించిన తర్వాత అమ్మకానికి పెట్టగా, కేవలం తొమ్మిది రోజుల్లోనే ఈ డీల్ పూర్తయింది. 'ఫోర్ట్‌బస్టర్స్' ఫేమ్ నటి అన్నీ పాట్స్ ఈ ఇంటిని కొనుగోలు చేశారు. ప్రకటించిన ధర కంటే కాస్త తక్కువకే అమ్మినా, కొన్న ధరతో పోలిస్తే కిర్‌స్టన్‌కు భారీ లాభం దక్కింది. దాదాపు 4,333 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ భవనాన్ని కేప్ కాడ్ ఆర్కిటెక్చర్ శైలిలో నిర్మించారు. సముద్రపు ఆకుపచ్చ, తెలుపు రంగులతో బయటివైపు ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంటి లోపల విశాలమైన లివింగ్ రూమ్, పురాతన షాండ్లియర్, చెక్క ఫైర్‌ప్లేస్ వంటివి క్లాసిక్ లుక్‌ను అందిస్తాయి. టోలుకా సరస్సును ఆనుకొని ఉండటం ఈ ఇంటికి మరో ప్రత్యేక ఆకర్షణ. అత్యాధునిక వంటగదిలో మార్బుల్ వర్క్, వైన్ రిఫ్రిజిరేటర్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ ఇంటి ప్రత్యేకమైన డిజైన్, సెలబ్రిటీ హోదా కారణంగా హాలీవుడ్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో ఇప్పటికీ దీని గురించి చర్చ జరుగుతూనే ఉంటుంది.



# వాయిదా పడిన బెల్లంకొండ 'హైందవ' కారణం అదే!

యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హైందవ' విడుదల వాయిదా పడింది. సంయుక్త కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తొలుత ఈ నెల 27న విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. అయితే, అనివార్య కారణాల వల్ల ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.మూన్‌షైన్ పిక్చర్స్ పతాకంపై మహేశ్ చందు నిర్మిస్తున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా వాయిదాపై నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులకు ఒక ఉత్తమ అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే 'హైందవ' విడుదలను వాయిదా వేస్తున్నాం. త్వరలోనే నూతన విడుదల తేదీని ప్రకటిస్తాం" అని మేకర్స్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఒక సరికొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. గత నెలలో విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకుల్లో విశేష ఆసక్తిని రేకెత్తించింది. రంగపురం అనే గ్రామంలోని పురాతన ఆలయంలో విగ్రహాలు మాయమవడం, ఒక గ్రామస్థుడి హత్య నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఈ కేసును దర్యాప్తు చేసే నాస్తికుడైన పోలీస్ ఆఫీసర్‌గా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్నారు. దైవ విశ్వాసం, హేతువాదం మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఈ సినిమాలో మహేశ్ మంజ్రేకర్ ఆలయ పూజారిగా నటిస్తుండగా, జేడీ చక్రవర్తి, శివాజీ రాజా, గెటప్ శ్రీను ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీతం అందిస్తుండగా, హరీశ్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు.




PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com